ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

ఢిల్లీ లిక్కర్ కేసు
కీలక మలుపు

కేసులో కవితను నిందితురాలిగా చేర్చిన సీబీఐ

26న విచారణకు రావాలని సిబిఐ నోటీసులు

2లో..

సంపుటి: 1 | సంచిక: 320 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 24 ఫిబ్రవరి 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

ఓఆర్ఆర్‌పై
ఘోర రోడ్డు ప్రమాదం

ఎమ్మెల్యే లాస్య నందిత మృతి

రెయిలింగ్‌ను ఢీకొన్న కారు

వరుస ప్రమాదాలను తట్టుకున్నా వెన్నాడిన మృత్యువు

సిఎ రేవంత్, మాజీ సిఎంకెసిఆర్ తదితరుల తీవ్ర దిగ్భ్రాంతి

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (ప్రభాత ఉదయం): మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓయువ మహిళానేత ప్రమాదంలో దుర్మరణం చెందారు. వరుస ప్రమాదాలను ఎదుర్కొంటూ వచ్చిన ఆమెను మృత్యువు జయిస్తూ వచ్చారు. చివరకు మృత్యువే జయించింది. కారు ప్రమాదంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత కన్నుమేశారు. ఎన్నో ఆశలతో తండ్రి వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని అసెంబ్లీలో అడుగు పెట్టిన ఆమెను మృత్యువు నిలనీయలేదు. నీవెంటే నేను అంటూ వెంటాడి చంపింది. చివరకు ఏడాదిలోపే తండ్రి దగ్గరకు లాస్య నందిత చేరుకున్నారు. ఇక వివరాల్లోకి వెళితే.. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత(37) శుక్రవారం తెల్లవారుజామున జరిగిన కారు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఎమ్మెల్యే ప్రయాణిస్తున్న కారు పటాన్‌చెరు ఓఆర్ఆర్ వద్ద ప్రమాదానికి గురైంది. అదుపుతప్పి రెయిలింగ్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. ఆమె పీఏ ఆకాశ్, డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ఎమ్మెల్యే భౌతిక కాయాన్ని పటాన్‌చెరు ఆస్పత్రికి తరలించారు. ఇటీవల ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ విషయం తెలిసిందే. నల్గొండలో భారాస బహిరంగసభకు హాజరై తిరిగి వస్తుండగా నార్కట్‌పల్లి సమీపంలోని చెర్లపల్లి వద్ద ఆమె ప్రయాణిస్తున్న కారును ఆటో ఢీకొట్టింది. ఇంతలోనే మరో రోడ్డు ప్రమాదంలో ఆమె ప్రాణాలు కోల్పోయారు. గత ఏడాది డిసెంబర్‌లో సికింద్రాబాద్‌లో ఓ కార్యక్రమానికి వెళ్లిన లాస్య లిఫ్టులో ఇరుక్కుపోయిన సంగతి తెలిపిందే. ఓవర్‌లోడ్ కారణంగా లిఫ్ట్ కిందకి పడిపోవడంతో అందులో చిక్కుకుపోయారు. ఇలా వరుస ప్రమాదాలు వెన్నాడినా బతికిబయటపడ్డారు. చివరకు జరిగిన ప్రమాదంలో ప్రాణాలు దక్కించుకోలేక పోయారు. దివంగత నేత సాయన్న కుమార్తె లాస్య నందిత. గతేడాది ఫిబ్రవరి 19న సాయన్న మృతి చెందారు. ఏడాది కాలంలోనే తండ్రి, కూతురు మృతి చెందడం.. ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది. 1987లో హైదరాబాద్‌లో జన్మించిన లాస్య నందిత.. కంప్యూటర్ సైన్స్‌లో బీటెక్ పూర్తి చేశారు. 2015లో రాజకీయాల్లోకి వచ్చారు. కంటోన్మెంట్

..మిగతా 2లో

సమ్మక్క సారలమ్మ పోరాట స్ఫూర్తితో
ప్రజా ప్రభుత్వం ఏర్పాటు

27వ తేదీన రెండు హామీల అమలు ప్రారంభం

రూ.2 లక్షల రుణమాఫీపై త్వరలోనే రైతులకు శుభవార్త

సమ్మక్క సారలమ్మ ఆశీర్వాదంతోనే తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మేడారం, ఫిబ్రవరి, 24 (ప్రభాత ఉదయం): ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా రూ.500కే గ్యాస్ సిలెండర్, తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి పేదవానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చే కార్యక్రమాన్ని ఈ నెల 27వ తేదీన ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ముఖ్య అతిథిగా హాజరవుతారని ముఖ్యమంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ఉన్న చిక్కుముడులు విప్పుతూ, ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నామని, ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామన్నారు. మేడారం మహా జాతర సందర్భంగా శ్రీ సమ్మక్క-సారలమ్మలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిలువెత్తు బంగారం (బెల్లం), పసుపు, కుంకుమ,గాజులు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిహామీని అమలు చేస్తామన్నారు. రైతులకు ఇచ్చిన రూ.2లక్షల రుణమాఫీనిపై బ్యాంకులతో చర్చిస్తున్నామని, త్వరలోనే రైతులకు మంచి శుభవార్త చెప్పబోతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సుప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.పది లక్షలకు పెంచామని గుర్తు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతిహామీని అమలు చేస్తామని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే 25 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, 6,956 మంది స్టాఫ్ నర్సుల నియామకం, 441 సింగరేణి ఉద్యోగులు, 15 వేల పోలీసు, ఫైర్ డిపార్టుమెంట్ ఉద్యోగాలు భర్తీ చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. మార్చి 2వ తేదీన మరో 6 వేలపైచిలుకు ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నామన్నారు. రెండు లక్షల ఖాళీలు భర్తీ చేస్తామని చెప్పామో...దానికి తగినట్లు 25 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, వాటిని ప్రజలకు కనిపించేలా.. కుళ్లుకుంటున్న వారికి వినిపించేలా ఎల్‌బీ స్టేడియంలో నే వేలాది మంది సమక్షంలో వారికి నియామక పత్రాలు ఇచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు. ఉద్యోగాలు ఇచ్చినా ఇవ్వలేదంటూ మామాఅల్లుళ్లు,తండ్రీకొడుకులు తమ ప్రభుత్వంపై గోబెల్స్‌లా అబద్ధపు, తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో యువకులకు ఉద్యోగాలు కల్పించేందుకు పది స్కిల్ యూనివర్సిటీలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. త్వరలోనే ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌ను నియమిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తాము అధికారంలోకి వచ్చి వంద రోజులు కాలేదని, జర్నలిస్టులు పదేళ్లు ఓపిక పట్టారని, త్వరలోనే వారి అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వాన్ని తేవడంతోనే జర్నలిస్టుల పని అయిపోలేదని కుట్రలు, కుతంత్రాలను తిప్పికొట్టడానికి సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. వాళ్లు ఇద్దరి (బీజేపీ-బీఆర్ఎస్‌ను ఉద్దేశించి) సమన్వయం మీకు తెలుసని, ఉదయం, సాయంత్రం మాట్లాడుకుంటున్నారని ముఖ్యమంత్రి తెలిపారు. పది సీట్లు బీజేపీకి, ఏడు సీట్లు కేసీఆర్‌కు మాట్లాడుకొని ఎన్నికలకు రాబోతున్నారని, ఆ చీకటి ఒప్పందాన్ని మీడియా మిత్రులు తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. సమ్మక్క-సారలమ్మ ఆశీర్వాదంతోనే తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో మంచి వర్షాలు పడి పాడిపంటలతో ప్రజలు విలసిల్లాలని, తెలంగాణలోని నాలుగు కోట్ల ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని సమ్మక్క సారలమ్మను వేడుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ ప్రాంతంతో, ఈ ప్రాంత శాసనసభ్యురాలు, మంత్రి సీతక్కతో తనకున్న వ్యక్తిగత అనుబంధం.. రాజకీయంగా తామిద్దరం కలిసి చేసిన ప్రయాణం అందరికీ తెలుసని ముఖ్యమంత్రి అన్నారు. తాము ఏ ముఖ్య కార్యక్రమం తీసుకున్నాఇక్కడ సమ్మక్క-సారలమ్మ ఆశీస్సులు తీసుకొనే మొదలుపెట్టామన్నారు. 2023, ఫిబ్రవరి ఆరో తేదీన

..మిగతా 2లో

మేడారంలో అమ్మవార్లను
దర్శించుకున్న గవర్నర్

మూడవసారి జాతరకు రావడం ఆనందదాయకం

తెలంగాణ గవర్నర్ తమిళ సై సౌందర్యరాజన్

మేడారం, ఫిబ్రవరి, 24 (ప్రభాత ఉదయం): దేశంలోనే అతిపెద్ద ట్రైబల్ మహా జాతర సందర్భంగా ఆదివాసి గిరిజనులకు ప్రత్యేక శుభాకాంక్షలు. కేంద్ర గిరిజన మంత్రితో కలిసి సమ్మక్క సారలమ్మ మహా జాతరలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ దంపతులు. కుంభమేళా మేడారం మహా జాతరలో గవర్నర్ గా 3వ సారి పాల్గొనడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని తెలంగాణ గవర్నర్ తమిళ సై సౌందర్యరాజన్ అన్నారు. శుక్రవారం తెలంగాణ గవర్నర్ తమిళ సై సౌందర్య రాజన్ కేంద్ర గిరిజన మంత్రి అర్జున్ ముండా తో కలిసి మేడారం మహా జాతరలో కొలువు తీరిన సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకుని తమ మొక్కులు చెల్లించారు. మేడారం మహా జాతరలో పాల్గొనేందుకు వచ్చిన గవర్నర్ దంపతులు, గిరిజన మంత్రికి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క) , ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ఘన స్వాగతం పలికారు. అనంతరం మీడియా సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో తెలంగాణ గవర్నర్ తమిళ సై సౌందర్య రాజన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ ముఖ్యంగా గిరిజనులు సంతోషంగా ప్రశాంతంగా ఆరోగ్యవంతంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నానని, గిరిజనులకు అతి పెద్ద పండుగ మేడారం మహా జాతరలో 3వ సారి పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని గవర్నర్ తెలిపారు. తెలంగాణ కుంభమేళా మేడారం మహా జాతర సందర్భంగా రాష్ట్రంలోని దేశంలోని గిరిజనులు అందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు గవర్నర్ తెలిపారు. లక్షలాదిమంది భక్తులు వచ్చి అమ్మవార్లకు తమ మొక్కలు చెల్లించుకుంటున్నారని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. గవర్నర్ గా విధులు నిర్వహిస్తూ తాను సైతం 6 గిరిజన, ఆదివాసి గ్రామాలను దత్తత తీసుకోవడం జరిగిందని, ఆదివాసి గిరిజనుల అభివృద్ధి కోసం అవసరమైన కృషి చేస్తానని గవర్నర్ పేర్కొన్నారు.

గ్రీస్‌లోని క్రీట్‌లో మెడిటరేనియన్‌లోని అతిపెద్ద విమానాశ్రయాన్ని నిర్మించడంలో
జిఎంఆర్ గ్రూప్ కీలక పాత్ర

విమానాశ్రయాన్ని నిర్మించడంలో జిఎంఆర్ గ్రూప్ పాత్రను గుర్తించిన గ్రీక్ పిఎం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23(ప్రభాత ఉదయం) జిఎంఆర్ గ్రూప్‌కి చెందిన అనుబంధ సంస్థ జిఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ గ్రీస్ ప్రధాన మంత్రి మిస్టర్ కిరియాకోస్ మిత్సోటాకిస్‌ను ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో తన అంతర్దృష్టితో భారతదేశ పర్యటన సందర్భంగా ఆతిథ్యం ఇచ్చే గౌరవనీయమైన అధికారాన్ని పొందింది. మిస్టర్ మిత్సోటాకిస్‌కు మిస్టర్ జిఎంఆర్ గ్రూప్ చైర్మన్ జి ఎం రావు, బొమ్మిడాల బిజినెస్ చైర్మన్ శ్రీనివాస్ బొమ్మిడాల, బిజినెస్ చైర్మన్, జిఎంఆర్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్స్ అండ్ ఎనర్జీ బి వి ఎల్ రావు, బిజినెస్ చైర్మన్ రవాణా %డ% అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్-జిఎం ఆర్ గ్రూప్ ఇతర ప్రముఖ వ్యాపార నాయకులతో కలిసి. ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లోని ఎయిర్‌పోర్ట్ ఆపరేషన్స్ కంట్రోల్ సెంటర్ ని అన్వేషిస్తున్నప్పుడు, మిత్సోటాకిస్ దాని వాతావరణం , వాస్తుశిల్పం పట్ల తన అభిమానాన్ని వ్యక్తం చేశారు. ఢిల్లీ విమానాశ్రయాన్ని ప్రపంచానికి భారతదేశం గేట్‌వే అని ప్రశంసించారు. జిఎం ఆధ్వర్యంలో కొనసాగుతున్న విమానాశ్రయాలలో హరిత మౌలిక సదుపాయాల కల్పనకు, అత్యాధునిక ప్రయాణీకుల అనుభవాలకు దోహదపడే సాంకేతికత, సుస్థిరత చర్యలను ఉపయోగించడాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. భారతదేశ పర్యటన సందర్భంగా,

..మిగతా 2లో

27న గ్రేటర్ జర్నలిస్టుల
హౌసింగ్ సొసైటీ సమావేశం

సిటీ బ్యూరో, ఫిబ్రవరి 23(ప్రభాత ఉదయం) గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం ఈనెల 27వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు చిక్కడపల్లి లోని త్యాగరాయ గానసభలో జరుగుతుందని సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని, టీ జేఏసీ నాయకులు ప్రొఫెసర్ కోదండరాం, రిజిస్ట్రార్ ఆఫ్ సొసైటీస్ అధికారులు పాల్గొంటారని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వివిధ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో పని చేస్తున్న దాదాపు వెయ్యిమంది జర్నలిస్టులు సొసైటీలో సభ్యులుగా ఉన్నారని, 2008 లో ఏర్పడిన ఈ సొసైటీలో ఎంతో మంది సీనియర్ జర్నలిస్టులు సభ్యత్వం పొంది గత పదిహేను సంవత్సరాలుగా ఇళ్ళస్థలాల కోసం ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాకుండా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఇళ్ళస్థలాల కోసం పలు మార్లు ప్రభుత్వాన్ని కోరినప్పటికీ సొసైటీ సభ్యులైన జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇవ్వకుండా తీవ్ర జాప్యం చేసిందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన జర్నలిస్టులను కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, తెలంగాణ ఉద్యమానికి, ప్రత్యేక రాష్ట్ర సాధనకు జర్నలిస్టులను వాడుకున్న కేసీఆర్... అధికారంలోకి వచ్చిన తర్వాత పదేళ్ళుగా పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ప్రస్తుతం ప్రజా పాలన లక్ష్యంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా జర్నలిస్టులకు న్యాయం చేయాలని,తమ గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీకి స్థలం కేటాయించి అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ళస్థలాలిచ్చి ఆదుకోవాలని కోరారు. ఈనెల 27న జరిగే సొసైటీ సర్వసభ్య సమావేశానికి సొసైటీ సభ్యులందరూ హాజరు కావాలని వారు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు.

ఓఆర్ఆర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి...

బోర్డు ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయారు. 2016లో సాయన్నతోపాటు భారాసలో చేరారు. 2016-20 మధ్య కవాడిగూడ కార్పొరేటర్‌గా పనిచేశారు. 2021 జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కవాడిగూడ నుంచి ఓటమి పాలయ్యారు. 2023 ఎన్నికల్లో కంటోన్మెంట్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. భాజపా అభ్యర్థిపై 17 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అంతలోనే ఆమె మృత్యు ఒడిని చేరడం అందరినీ కలచివేసింది. ఈ ఘటనతో బిఆర్ఎస్ సమా అధికార, విపక్ష బిజెపి నేతలు కూడా తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. లాస్యనందిత అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆమె కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నందిత తండ్రి సాయన్నతో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. లాస్య నందిత మృతిపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె కుటంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అతి పిన్న వయసులో ఎమ్మెల్యేగా ప్రజామన్ననలు పొందారని.. రోడ్డు ప్రమాదంలో అకాల మరణం ఎంతో బాధాకరమని పేర్కొన్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత కారు ప్రమాదం దుర్మరణం పాలైన ఘటన తెలంగాణలో సంచలనం రేపుతోంది. తెల్లవారుజామునే కావడంతో ఈ ప్రమాదం ఎలా జరిగిందన్న పూర్తి విషయాలైతే తెలియడం లేదు. కారును పూర్తిగా పరిశీలించి పోలీసులు ఇప్పుడిప్పుడే ఓ అంచనాకు వస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ కేసులో ట్విస్ట్ ఒకటి వెలుగు చూసింది. ఇప్పటి వరకూ కారు అదుపుతప్పి రెయిలింగ్‌ను ఢీకొనడంతో ఇంత ఘోర ప్రమాదం జరిగిందని అంతా భావిస్తున్నారు. కానీ తాజాగా కారును పరిశీలించిన పోలీసులు కేవలం రెయిలింగ్‌ను ఢీకొనడం వల్లే ఇంత ఘోర ప్రమాదం జరగలేదన్న అంచనా కు వచ్చారు. రెయిలింగ్‌తో పాటు ముందున్న లారీని సైతం లాస్య నందిత కారు ఢీ కొట్టినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అతివేగంగా వచ్చిన కారు ముందున్న వాహనాన్ని ఢీకొట్టినట్లు ఆనవాళ్లు కనిపించాయి. కారు బ్యానెట్ పైభాగం పూర్తిగా ధ్వంసమైంది. కారుకు ఎడమవైపు ఉన్న ముందు చక్రం సైతం పూర్తిగా ధ్వంసమైంది. మీటర్ బోర్డ్ 100 కిలోమీటర్ల స్పీడ్ వద్ద స్టక్ అయినట్లు పోలీసులు గుర్తించారు. నందిత కారు బ్యానెట్ పై భాగంలో అంటుకొని ఉన్న ఇసుక క్లూస్‌ను పోలీసులు సేకరించారు. ఔటర్ రింగ్ రోడ్డు రెయిలింగ్‌ను ఢీ కొడితే ఈ స్థాయిలో ప్రమాదం జరగకపోవచ్చని నిపుణులు అంటున్నారు.

లాస్యనందిత మృతితో బిఆర్ఎస్ షాక్.. ఇంటికి వెళ్లి పార్థివదేహానికి కెసిఆర్ నివాళి

కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతితో బిఆర్ఎస్‌లో తీవ్ర విషాదం నెలకొంది. ఓ యువ ఎమ్మెల్యే మృతితో నేతలంతా షాక్‌కు గురయ్యారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత భౌతిక కాయానికి మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాళులు అర్పించారు. కార్ఖానాలోని లాస్య నందిత నివాసానికి చేరుకున్న ఆయన ఆమె భౌతిక కాయంపై పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. అనంతరం లాస్య నందిత మాతృమూర్తి, మాజీ ఎమ్మెల్యే సాయన్న సతీమణిని, ఇతర కుటుంబసభ్యులను కేసీఆర్ పరామర్శించారు. అంతకుముందు లాస్య నందిత మరణవార్త తెలియగానే కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఆమె మృతికి సంతాపం తెలిపారు. రోడ్డు ప్రమాదంలో లాస్య నందిత అకాల మరణం చెందడం ఎంతో బాధాకరమన్నారు. అతిపిన్న వయస్సులో ఎమ్మెల్యేగా నందిత ప్రజల మన్ననలు పొందారని చెప్పారు. కష్టకాలంలో వారి కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. లాస్యనందిత పార్థివదేహాని బీఆర్ఎస్ నేతలు నివాళులర్పించారు. కార్ఖానాలో నివాసానికి వెళ్లిన ఎమ్మెల్సీ కవిత, ఎంపీ కేకే, మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, హరీశ్ రావు, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దారం నాగేందర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, కార్పొరేటర్ విజయా రెడ్డితోపాటు పలువురు నాయకులు ఆమె భౌతిక కాయానికి పుష్పాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

పాడె మోసిన హరీశ్ రావు

ఈ అంత్యక్రియల్లో లాస్య నందిత భౌతికదేహాన్ని పాడెపై తీసుకెళ్తుండగా.. మాజీ మంత్రులు హరీశ్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి ఆమె పాడె మోశారు. ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డిలు కూడా పాడె మోసిన వారిలో ఉన్నారు.

లక్ష్మీదేవి పేల్లి ప్రాజెక్టు పూర్తి చేసేది బిజెపినే

మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి

జాతీయ హోదా అనేది పాత పద్ధతి

నదుల అనుసంధానంతో తాగునీరుకు ఇబ్బంది లేకుండా చూస్తాం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలివి లేదు

గత ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి లేక ఆర్ఓబి పూర్తి కాలేదు

షాద్ నగర్, ఫిబ్రవరి 23(ప్రభాత ఉదయం) భారతీయ జనతా పార్టీకి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి ఉందని... లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు ను బిజెపి పూర్తిచేస్తుందని ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాజీ ఎంపీ ఏపీ జితేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఏబీ కాంప్లెక్స్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన సందర్భంగా గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ఖజానాలో బోకి చిప్పలు మిగిల్చాడని, కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీ ఎంపీలను గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని.. అప్పుడే ఆరోగ్యానికి ఆరు గ్యారంటీలు అమలు అవుతాయని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఎంతసేపు ప్రాజెక్టులకు జాతీయ హోదా అంటూ మాట్లాడుతున్న రేవంత్ రెడ్డికి తెలివి లేదని, అసలు ప్రాజెక్టుకు జాతీయ హోదా అనేది పాత పద్ధతి అన్నారు. నదులను అనుసంధానం చేయడం ద్వారా ఎక్కడ సాగు, తాగునీరు కు ఎక్కడ ఇబ్బందీ ఉన్నా ఆ ప్రాంతానికీ వాటిని తరలించే విదంగా బిజేపీ చర్యలు తీసుకుంటుందన్నారు. ఇందులో భాగంగానే ఇటీవలే హర్యానా, రాజస్తాన్ రాష్ట్రాలు అగ్రిమెంట్ చేసుకున్నాయని అదేవిధంగా ఏపి, తెలంగాణా నుండి సంతకాలు చేసి ఇస్తే గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేస్తామన్నారు. బీఆర్ఎస్ పాలనలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు మొత్తం ఫెయిల్యూర్ అయ్యిందని ఎదుల, వట్టెం, కరివెన, ఉదందాపూర్ పూర్తి కాలేవని ఇక లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు ఊసేలేదన్నారు. తెలంగాణా అభివృద్ధి కోసం కేంద్రం ఎన్నో నిధులను ఖర్చు చేస్తుందన్నారు. చటాన్ పల్లి ఆర్ఓబి పనుల కోసం కేంద్రం నిధులు మంజూరు చేసి టెండర్లకు ఆహ్వానించినా స్థానికంగా గత ఎమ్మేల్యే చిత్తశుద్ధి లేక స్థల సేకరణకు సంబందించి అప్పటి ప్రభుత్వంపై ఒత్తిడి తెలేక పోయారన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు నాగురావ్ నామోజీ, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, దేపల్లి అశోక్ గౌడ్, వెంకటేష్ గుప్తా, మఠం రుషికేష్, భూషణ్, వంశి, మురళీ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బాల నారాయణ

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

సీఎం రేవంత్ రెడ్డి

కాంగ్రెస్‌లో చేరిన కొత్తకోట బిఆర్ఎస్ నాయకులు

కొత్తకోట, ఫిబ్రవరి 23(ప్రభాత ఉదయం) కొత్తకోట మండలం బి ఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణానికి చెందిన కొత్తకోట మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ, మాజీ మార్కెట్ చైర్మన్ సాక బాల నారాయణ , 13వ వార్డు కౌన్సిలర్ పి. రామ్మోహన్ రెడ్డి, పి భాస్కర్ రెడ్డి , పీ మధుసూదన్ రెడ్డి లు దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి,ఎఐసిసి కార్యధర్శి చల్లా వంశీచంద్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం వారిని ఆహ్వానించి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువాలు వేసి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బాల నారాయణ మాట్లాడుతూ... కాంగ్రెస్ అభివృద్ధి, సంక్షేమ పాలనలో భాగ్యసామ్యం కావాలని నిర్ణయించుకొని కాంగ్రెస్ పార్టీలో చేరామన్నారు. ఎమ్మెల్యే జిఎంఆర్ సహకారంతో కొత్తకోట పట్టణ అభివృద్ధికి పాటుపడతామన్నారు బాల నారాయణ కాంగ్రెస్ లో చేరడంతో పట్టణ కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహం నిండుకుందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట మండల , పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గ్రీస్‌లోని క్రీట్‌లో మెడిటరేనియన్‌లోని అతిపెద్ద విమానాశ్రయాన్ని నిర్మించడంలో జిఎంఆర్ గ్రూప్ కీలక పాత్ర

మొదటి పేజీ తరువాయి...

గ్రీకు ప్రధాని మిస్టర్ కిరియాకోస్ మిత్సోటాకిస్ తన ఆలోచనలను పంచుకున్నారు, "మనం ఇప్పటికే గ్రీక్ మౌలిక సదుపాయాలలో భారతీయ కంపెనీలు పెట్టుబడులు పెట్టడంలో ఆశ్చర్యం లేదు. జిఎంఆర్ నిర్వహిస్తున్న ఢిల్లీ విమానాశ్రయం నియంత్రణ కేంద్రాన్ని సందర్శించడానికి ముంబైకి వెళ్లే ముందు నేను చాలా ఆనందించాను. నా స్వస్థలమైన క్రీట్ ద్వీపంలో కొత్త విమానాశ్రయాన్ని నిర్మించడంలో జిఎంఆర్ చురుకుగా పాల్గొంటోంది, ఇది ప్రస్తుతం మధ్యధరా ప్రాంతంలో నిర్మించబడిన అతిపెద్ద విమానాశ్రయం. ఇది ప్రారంభం మాత్రమే కావచ్చు. " జిఎంఆర్ గ్రూప్ చైర్మన్ జి.ఎం. రావు ఈ సందర్శన ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు, " జిఎంఆర్ గ్రూప్ భారతదేశ పర్యటనలో గ్రీకు ప్రధానికి ఆతిథ్యం ఇవ్వడం నిజంగా ఒక విశేషం. ప్రధాన మంత్రి కిరియాకోస్ మిత్సోటాకిస్ పెంపకంలో విశేషమైన నిబద్ధతను ప్రదర్శించారు. విదేశీ పెట్టుబడులు, చురుకైన విధానం , దృఢమైన అంకితభావానికి ఉదాహరణ. ఈ సందర్శన మన దేశాల మధ్య బంధాన్ని బలపరుస్తుంది, భవిష్యత్ అభ్యాస అనుభవాలు మరియు సంపూర్ణ ఆర్థిక వృద్ధికి హామీ ఇస్తుంది." జిఎంఆర్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్స్ అండ్ ఎనర్జీ బిజినెస్ చైర్మన్ శ్రీనివాస్ బొమ్మిడాల జోడించారు, "గ్రీస్ ప్రధాని ఢిల్లీ విమానాశ్రయం సందర్శన జిఎంఆర్ గ్రూప్ , గ్రీస్ ప్రభుత్వం మధ్య బలమైన సంబంధాలను సూచించడమే కాకుండా అంతర్జాతీయంగా పెంపొందించడంలో మా నిబద్ధతకు నిదర్శనం. సహకారాలు, భాగస్వామ్య వృద్ధి, పరస్పర ప్రయోజనాల భవిష్యత్తును అంచనా వేస్తున్నాము. మా ప్రాజెక్టులు, ముఖ్యంగా జిఈకే టెర్నా సహకారంతో క్రీట్‌లోని ప్రతిష్టాత్మక హెరాక్లియన్ అంతర్జాతీయ విమానాశ్రయ ప్రాజెక్ట్, గ్రీస్ ఆర్థిక అభివృద్ధికి సహకరించడంలో మా అంకితభావానికి ఉదాహరణ. జి ఈ కే టెర్నా గ్రూప్ యొక్క ఛైర్మన్ , సీఈవో జార్జ్ పెరిస్టెరిస్ నేతృత్వంలోని జిఈకే టెర్నాతో మా భాగస్వామ్యం జిఎంఆర్ గ్రీస్‌లో పెట్టుబడి అవకాశాలను ముఖ్యంగా కలమట విమానాశ్రయంలో చురుకుగా అన్వేషిస్తోంది. జిఈకే టెర్నా సహకారంతో క్రీట్‌లోని ప్రతిష్టాత్మక హెరాక్లియన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్ట్, గ్రీస్‌లోని జిఎంఆర్ గ్రూప్‌కు పరివర్తనాత్మక ప్రయాణాన్ని సూచిస్తుంది. ఇది ఏథెన్స్ విమానాశ్రయం తర్వాత గ్రీస్‌లో రెండవ అత్యంత రద్దీగా ఉండే విమానాశ్రయం మరియు దేశంలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ అభివృద్ధిలో అగ్రగామిగా మారనుంది. ఈ ప్రాజెక్ట్ ప్రయాణ అనుభవాలను విప్లవాత్మకంగా మార్చడం, కనెక్టివిటీని మెరుగుపరచడం, ఉపాధి అవకాశాలను సృష్టించడం, ఆర్థిక వృద్ధిని ప్రేరేపించడం లక్ష్యంగా పెట్టుకుంది. జిఎంఆర్ గ్రూప్ పురోగతి,సహకారం కోసం దాని నిబద్ధతను పునరుద్ఘాటించింది, గ్రీస్‌లో కొత్త పెట్టుబడి అవకాశాలను చురుకుగా కొనసాగించడాన్ని ప్రకటించింది. జిఈకే టెర్నాతో కొనసాగుతున్న భాగస్వామ్యాన్ని మరింతగా కొనసాగించింది.

ఢిల్లీ లిక్కర్ కేసు కీలక మలుపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి, 24 (ప్రభాత ఉదయం): ఢిల్లీ లిక్కర్ కేసులో ఏడాది గ్యాప్ తర్వాత ఎమ్మెల్సీ కవితకు సీబీఐ నోటీసులు ఇవ్వడమే కాదు, ఆమెను నిందితురాలిగా పేర్కొనడం ఇప్పుడు కలకలం రేపుతోంది. గతంలో ఇంటికొచ్చి స్టేట్‌మెంట్ తీసుకున్న సీబీఐ%ూ% ఈ 26న ఢిల్లీకి రావాలని, తమ ఎదుట విచారణకు రావాలంటూ నోటీసులు ఇచ్చింది. ఈ కేసులో కవితను నిందితురాలిగా చేర్చి 41-%ూ% కింద సీబీఐ నోటీసులు ఇచ్చింది. గతంలో సమాచారం కోసం కవితను హైదరాబాద్‌లోని తన ఇంటికి వచ్చి 160 సీఆర్‌పీసీ కింద ప్రశ్నించింది సీబీఐ. 2022 డిసెంబర్‌లో కవితను ప్రశ్నించింది సీబీఐ. ఇదే కేసులో ఇప్పటికే మూడుసార్లు కవితను ఈడీ కూడా విచారించింది. లిక్కర్ కేసులో కీలక నిందితులు అప్రూవర్లుగా మారడంతో.. వారిస్టేట్మెంట్స్ ఆధారంగా కవితకు నోటీసులు జారీ చేసింది సీబీఐ. లిక్కర్ కేసులో నిందితులు మాగుంట రాఘవ, శరత్ చంద్రారెడ్డితో పాటు.. కవిత ఢిల్లీ పీఏ అశోక్ కౌశిక్ అప్రూవర్‌గా మారడంతో.. కేసు కీలక మలుపు తిరిగింది. పీఏ అశోక్ జడ్జి ముందు సంచలన విషయాలు చెప్పాడు. లిక్కర్ వ్యవహారంలో.. పలువురికి ముడుపులు అందించినట్టు అంగీకరించాడు. దీంతో.. అశోక్‌ను, కవితను నిందితులుగా చేర్చి.. విచారించేందుకు సిద్ధమైంది సీబీఐ. అశోక్ ఇచ్చిన సమాచారంతో కవితను ప్రశ్నించే అవకాశం ఉంది. కవితకు సీబీఐ నోటీసులపై స్పందించారు కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి. కవితను అరెస్ట్ చేస్తే కేసీఆర్ ఫ్యామిలీ రోడ్డెక్కుతుందని, సింపతీతో బీఆర్ఎస్ ఎంపీ సీట్లు గెలిచే ప్లాన్ చేస్తోందన్నారు జగ్గారెడ్డి. కాంగ్రెస్‌కి వచ్చే ఎంపీ సీట్లు గండికొట్టేందుకు బీజేపీ-బీఆర్ఎస్ ఈ ప్లాన్ చేశాయన్నారు జగ్గారెడ్డి. లిక్కర్ కేసులో ఈడీ నోటీసుల్ని ఇప్పటికే.. సుప్రీంలో సవాల్ చేశారు కవిత. ఆ పిటిషన్‌కి సంబంధించి ఈ నెల 28న విచారణ ఉంది. ఈ గ్యాప్‌లో వచ్చిన సీబీఐ నోటీసులకు కవిత స్పందిస్తారా.. విచారణకు వెళ్తారా లేదా అన్నది ఉత్కంఠగా మారింది. సుప్రీంలో విచారణ ఉండటంతో.. కవిత సీబీఐ విచారణకు గైర్హాజరు అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. సుప్రీంలో కేసు విచారణ తర్వాతే సీబీఐ విచారణకు వెళ్తానని.. ఢిల్లీ హైకోర్ట్ లో కవి పిటిషన్ వేసే అవకాశం ఉంది.

ఎమ్మెల్యే లాస్య నందిత పార్థివ దేహం వద్ద పుష్ప గుచ్ఛాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్

ఎమ్మెల్యే లాస్య నందిత మరణం బాధాకరం: ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

బుద్వేల్, ఫిబ్రవరి23(ప్రభాత ఉదయం) : కంటోన్మెంట్ ఎమ్మెల్యే , దివంగత శాసనసభ్యులు సాయన్న కుమార్తె లాస్య నందిత మరణం బాధాకరమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే లాస్య నందిత పార్థివ దేహాన్ని సందర్శించిన ప్రకాష్ గౌడ్ పుష్ప గుచ్ఛాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. లాస్య నందిత మరణం బాధాకరమని అన్నారు. చిన్న వయసులోనే ఎమ్మెల్యేగా గెలిచి అతి త్వరగా మరణించడం తనను ఎంతో కలిసచివేసిందన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్ ఆపరేటర్ దారుణ హత్య

సంఘటన స్థలాన్ని సందర్శించిన డి శివ శంకర్, ఏ డి ఈ స్వామి

హర్యా కుటుంబానికి న్యాయం చేయాలని సంస్థ ఉద్యోగులు విజ్ఞప్తి

చేవెళ్ల, ఫిబ్రవరి 23(ప్రభాత ఉదయం) చేవెళ్ల మండలం ఆలూరు విద్యుత్ సబ్ స్టేషన్లో ఆపరేటర్ గా పనిచేస్తున్న హర్యా (40) దారుణ హత్యకు గురయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...శంకర్ పల్లి మండలం మోకిల గ్రామానికి చెందిన హర్యా (40)చేవెళ్ల మండలంఆలూరు విద్యుత్ సబ్జెస్టేషన్ లో రెండేళ్లుగా ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. హార్య కు భార్య పద్మ, కుమారుడు దేవేందర్, కూతురు దివ్య ఉన్నారు. దుండగులు హర్య ను హత్య చేసి సబ్ స్టేషన్ ఫోన్, పర్సనల్ ఫోన్లు తీసుకుని పారిపోయారు. విద్యుత్ శాఖ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన స్థలాన్ని ఇబ్రహీం భాగ్ విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ ఎం శివశంకర్, చేవెళ్ల అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ స్వామి, అసిస్టెంట్ ఇంజనీర్ లు జానీ మోహినుద్దిన్, నరేందర్ లు సందర్శించారు.

హత్యకు గురైన విద్యుత్ ఆపరేటర్ హారియా(ఫైల్ ఫోటో)

గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సబ్ స్టేషన్ ల వద్ద భద్రత పెంచాలి

గ్రామీణ ప్రాంతాలలో గల విద్యుత్ సబ్ స్టేషన్ ల వద్ద భద్రత పెంచాలని విద్యుత్ సంస్థ ఉద్యోగుల సంఘం నాయకులు యాజమాన్యాన్ని కోరారు. ప్రస్తుతం విద్యుత్ సబ్ స్టేషన్ ల వద్దా ఒక ఆపరేటర్ మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని అక్కడ సీసీ కెమెరాలు కానీ, లైట్లు సరిగా లేకపోవడం వల్ల రాత్రి వేళల్లో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని తోటి ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద కనీసం ఇద్దరినీ రాత్రి వేళల్లో విధులు నిర్వహించే విధంగా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వివిధ సంఘాలు డిమాండ్ చేశాయి. విధులు నిర్వహిస్తూ దారుణ హత్యకు గురైన హర్యా కుటుంబానికి టి ఎస్ ఎస్ పీడీసీఎల్ యాజమాన్యం న్యాయం చేయాలని కోరారు. హర్యా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం తో పాటు 25 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. హంతకులను వెంటనే గుర్తించి సబ్ స్టేషన్ ల వద్ద ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా పూర్తి భద్రత కల్పించాలని ఆయన కోరారు.

సమ్మక్క సారలమ్మ పోరాట స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి...

హాత్ సే హాత్ జోడోను ఇక్కడ నుంచే ప్రారంభించామని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ప్రజా తీర్పు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉంటుంది.. కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వ ఏర్పడుతుందని తాము ఆనాడే చెప్పామన్నారు. రాబోయే సమ్మక్క సారలమ్మ జాతరను భక్తులకు అసౌకర్యం కలగకుండా, అన్నిరకాల ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించి చేస్తామని ఆనాడే చెప్పామని, అలానే చేశామన్నారు. అమ్మల ఆశీస్సులతో సీతక్క, కొండా సురేఖ మంత్రులయ్యారని, తమందరికీ వివిధ హోదాలు, బాధ్యతలు వచ్చాయనన్నారు. ఆ బాధ్యతతోనే సుమారు ఒక కోటి యాభై లక్షల మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగొద్దని, ఏర్పాట్లలో లోపం ఉండదనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం రూ.110 కోట్లను జాతరకు కేటాయించిందని ముఖ్యమంత్రి తెలిపారు. ఎన్నికలు పూర్తికాగానే జాతరపై దృష్టి పెట్టాల్సి రావడంతో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను బృందంగా ఏర్పాటు చేసి సమన్వయంతో పనులు చేయించినట్లు చెప్పారు. ఆడ బిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడమే తమ ప్రభుత్వ తొలి నిర్ణయమని, జాతరకు ఆడ బిడ్డలు పెద్ద ఎత్తున వస్తున్న నేపథ్యంలో ఆరు వేల ఆర్టీసీ బస్సులతో రవాణా సౌకర్యం ఏర్పాటు చేశామని, అన్ని డిపోల నుంచి బస్సులను ఇక్కడి పంపాలని ఆదేశించడంతో పాటు అదనంగా వంద కొత్త బస్సులు కొనుగోలు చేసి జాతరకు వాటిని వినియోగించామని ముఖ్యమంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో 18 కోట్ల మంది ఆడ బిడ్డలు ఉచిత బస్సులు వినియోగించుకున్నారని, జాతరకు లక్షలాది మంది మహిళలు వచ్చేందుకు ఉచిత బస్సు ప్రయాణం ఉపయోగపడిందని ముఖ్యమంత్రి అన్నారు. సమ్మక్క-సారలమ్మ అంటేనే పోరాట స్ఫూర్తి అని, ప్రజలపై ఆధిపత్యం చలాయించాలనుకున్న, ప్రజలను పీడించైనా పన్నులు వసూలు చేయాలనుకున్న రాజులను పేదలు, ఆదివాసీ బిడ్డలైన తల్లీబిడ్డలు, తండ్రీ కొడుకులు అంతా కలిసికట్టుగా పోరాడారని ఆయన కొనియాడారు. బడుగుల, ఆదివాసీల పక్షాన కొట్లాడి నేలకు ఒరిగినందునే వందల సంవత్సరాలైనా సమ్మక్క సారలమ్మను దేవుళ్లుగా కొలుస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. తమను నమ్ముకున్న ప్రజల కోసం నిలబడి పాలకులతో కొట్లాడినందుకు అమరులై వారు దేవతలుగా వెలిశారని ముఖ్యమంత్రి శ్లాఘించారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు పాలకుడు ప్రజలను వేధించినప్పుడు, పీడించినప్పుడు, ఆధిపత్యం చలాయించాలనుకుప్పుడల్లా ఎవరో ఒకరు నిలబడతారని, నిలబడ్డవాడు, నిటారుగా నిలబడి పేద ప్రజల పక్షాన కొట్లాడినవాడు విజయం సాధిస్తారనే స్ఫూర్తిని సమ్మక్క-సారలమ్మ నుంచి తాము పొందామని ముఖ్యమంత్రి అన్నారు. ఆ స్ఫూర్తితోనే పదేళ్లుగా పాలకులు చేస్తున్న అరాచకాన్ని, దోపిడీని, ప్రజలపై ఆధిపత్యం చలాయించాలనుకొని తామే రాజులం, శాశ్వతం అనుకున్న వారిపై తిరగబడి ప్రజల తరఫున కొట్లాడామన్నారు. ఆ రోజు ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని నిలబడినందునే ఈ రోజు పేదల ప్రభుత్వం ఏర్పడిందని ముఖ్యమంత్రి తెలిపారు. సమ్మక్క-సారలమ్మల స్ఫూర్తి ప్రజాస్వామిక దేశంలో తెలంగాణ రాష్ట్రంలో తమందరిని ప్రభావితం చేసి పోరాటంలో ముందుకు నడిపినందునే ఈరోజు ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ప్రజా పాలన ద్వారా ప్రజలకు చేరువై ప్రజల సమస్యలు పరిష్కరించడానికి తమ శాయశక్తులా కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

అట్టడుగు కులాల అభ్యున్నతికి బాబా గాడ్గే ఎంతో కృషి

సంతు గాడ్గే చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు సంగెమ్ సూర్యారావు ఘనంగా సంతు గాడ్గే బాబా 148వ జయంతి

షాద్ నగర్ , ఫిబ్రవరి 23(ప్రభాత ఉదయం) అంటరానితనం నిర్మూలన కోసం, మూఢనమ్మకాల బారి నుంచి సమాజాన్ని మేలుకొలిపిన గొప్ప యోధుడు కర్మయోగి సంతు బాబా గాడ్గే అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు సంగెమ్ సూర్యారావులు కొనియాడారు. శుక్రవారం ఈమేరకు సంతు బాబా గాడ్గే 148వ జయంతి వేడుకలను పురస్కరించుకొని బీసీ సమాజ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కన్వీనర్ దొంతుల సురేష్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... బాబా గాడ్గే తన జీవితాంతం పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చి స్వచ్ఛ భారత్ కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. ప్రతిరోజు ఏదో ఒక ఊరికి చీపురుతో ఊరంతా శుభ్రం చేసే వారిని గుర్తు చేశారు. బాబా శ్రమదానం వల్లే స్వచ్ఛభారత్ కు మూలాలు ఏర్పడ్డాయని ప్రశంసించారు. జంతు బలి ఇచ్చే ఆహారాన్ని సమాజం నుంచి తరిమేసిన మహానుభావుడు బాబా గాడ్గే అని, నవ సమాజ నిర్మాణం కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. సమాజంలోని అట్టడుగు కులాల అభ్యున్నతి కోసం కృషి చేయడంతో పాటు వివక్షతపై బాబా గాడ్గే ప్రశ్నించారని బీసీ సమాజ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కన్వీనర్ దొంతుల సురేష్ కుమార్ ముదిరాజ్ పేర్కొన్నారు. అనంతరం జన నాయక్ భారతరత్న కర్పూర్ ఠాకూర్ క్యాలెండరును ఎమ్మెల్యే చేతుల మీద ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో చెక్కలశ్రీశైలం ముదిరాజ్ మీడియా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, శ్రీనివాస్ సాగర మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ బిసిసమాజ్, అందె మోహన్ ముదిరాజ్, ఉషన్న ముదిరాజు మీడియా అధ్యక్షులు బిసి మహబూబ్నగర్, కో కన్వీనర్ సవారీ సత్యం, ఎమ్ వి. రమణ వార్త, శేఖర్, దిడ్డి గోపాల్ నారాయణ్, రమేష్ రోమియో, నక్క బాలురాజు, మాణిక్యం, దాసు, యాదయ్య, శేఖర్, నవీన్ కుమార్, రంజిత్, అక్షయ్, ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గద్దెల పై సమ్మక్క సారాలమ్మలు

సమ్మక్క సారాలమ్మ. లకు బోనాలు సమర్పిస్తున్న శివ సత్తులు, పూజారి చంద్ర కుమార్

అమ్మ వార్లను దర్శించుకుంటున్న భక్తులు

చిన్న మేడారంగా విలసిల్లుతున్న రాజేంద్రనగర్ మానసా హిల్స్ సమ్మక్క సారాలమ్మ దేవాలయంలో భక్తుల కిటకిట

బుద్వేల్, ఫిబ్రవరి23(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ మానసా హిల్స్ , ఏవీఎస్ రెడ్డి కాలనీ సమీపంలో గల ఎత్తైన కొండల మధ్యన ఉన్నటువంటి సమ్మక్క , సారాలమ్మ ల దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్న మేడారం గా ప్రసిద్ధిగాంచిన రాజేంద్రనగర్ మానసా హిల్స్ సమ్మక్క సారమ్మ ల దేవాలయంలో మాఘశుద్ధ పౌర్ణమిని పురస్కరించుకొని అమ్మవార్ల గద్దె ప్రవేశం కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది. వందలాదిమంది భక్తులు ఈ పూజలలో పాల్గొన్నారు. అమ్మవార్లకు భక్తులు కుంకుమ బరణిలు సమర్పించుకున్నారు. నిర్వాహకులు నీరుడు శ్రీరాములు ముదిరాజ్, ఆధ్వర్యంలో ఆలయ పూజారి చంద్రకుమార్ ఏర్పాట్లను చేశారు . పూజా కార్యక్రమాల్లో మైలార్ దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహేందర్ గౌడ్, కార్పొరేటర్లు నిఖిల సంగారెడ్డి, సాగర్ గౌడ్, ప్రేమ్ గౌడ్ , గోఖరి సురేష్ గౌడ్ లతోపాటు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. శనివారం సమ్మక్క సారాలమ్మ ల ఎదుర్కోలు జాతర ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

సమ్మక్క సారాలమ్మ లను దర్శించుకున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు

సమ్మక్క సారాలమ్మ దేవాలయం

దశలవారిగా అభివృద్ధి పనులు చేపడతాం: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

బుద్వేల్, ఫిబ్రవరి 23 ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ డివిజన్ గోల్డెన్ హైట్స్ కాలనీలో శుక్రవారం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ స్థానిక కార్పొరేటర్ పి.అర్చన జయప్రకాష్‌తో కలిసి పర్యటించారు. కాలనీలో రూ.48లక్షలతో చేపట్టిన బీటీరోడ్డు పనులకు పూజలు చేసి ప్రారంభించారు. గోల్డెన్ హైట్స్ కాలనీలో గల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. గోల్డన్ హైట్స్ కాలనీ, జన చైతన్య కాలనీలలో రెండు కమ్యూనిటీ హాల్ లు నిర్మాణం కావాలని స్థానికులు కోరగా, అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. అధికారులకు ప్రతిపాదనలు సిద్ధంచేయాలని సూచించారు.చాలా వీధులలో మంచినీటి పైప్ లైన్లు లేవని, రోడ్లు లేవని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దానికి ఎమ్మెల్యే స్పందిస్తూ రాజేంద్రనగర్ సర్కిల్ ఇంజనీరింగ్ , వాటర్ వర్క్స్ అధికారులు కాలనీలో నెలకొన్న సమస్యలను గుర్తించి అంచనాలు తయారు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పి అర్చన జయప్రకాష్, నాయకులు పలుగు చెరువు మహేష్, అధికారులు నాగేందర్, భద్రునాయక్, వెంకోబా, శ్రావ్య రెడ్డి పాల్గొన్నారు.

గోల్డెన్ హైట్స్ కాలనీ లో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

గోల్డెన్ హైట్స్ కాలనీ లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, కార్పొరేటర్ పి. అర్చన జయప్రకాష్

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిపై విచారణ జరపాలి

బుద్వేల్, ఫిబ్రవరి23(ప్రభాత ఉదయం):బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అక్రమాలు, కుంభకోణాలపై సిబిఐ విచారణ చేయిస్తానన్న రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ఆ విషయాన్ని మరిచిపోయాడని బీజేపీ శాసనసభాపతి ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. బీజేపీ విజయ సంకల్ప బస్సు యాత్ర శుక్రవారం రాజేంద్రనగర్‌లో కొనసాగింది. నాలుగవ రోజు విజయ సంకల్ప యాత్ర సందర్భంగా రాజేంద్రనగర్ అసెంబ్లీ పరిధిలో స్థానిక టి ఎల్ ఎం గార్డెన్స్ లో శుక్రవారం జరిగిన సమావేశంలో నిర్మల్ బీజేపీ ఎమ్మెల్యే, పార్టీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశం లో ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, అధికార కాంగ్రెస్, గత పాలకులైనా, బీఆరెఎస్ ప్రభుత్వం మీద విరుచుకు పడ్డారుని గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం లోనే భారత్ ఒక బలమైన ఆర్థిక శక్తిగా ఎదుగుతుందన్నారు. ప్రస్తుతం వస్తున్న సర్వేల్లో భారీ మెజారిటీతో కేంద్రంలో తిరిగి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని, మన చేవెళ్ల నుండి కూడా విశ్వేశ్వర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలనీ పిలుపునిచ్చారు.తెలంగాణ ప్రజలు ఒక అవినీతి ప్రభుత్వాన్ని భూస్థాపితం చేశారనీ, కానీ ప్రస్తుత ప్రభుత్వం అవినీతిని ప్రోత్సహించేలా ప్రవర్తిస్తుందనీ దుయ్యబట్టారు. బీఆర్ఎస్. ప్రభుత్వం చేసిన అక్రమాల మీద, కుంభకోణాల మీద సిబిఐ విచారణ చేపిస్తా అన్న రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ఆ విషయాన్ని మరిచిపోయి గత ప్రభుత్వానికి మద్దతు గా నిలుస్తున్నాడనీ మండిపడ్డారు.బీఆర్ ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి గత ప్రభుత్వంలో చేసిన అన్యాయాలు, అక్రమాలు, కబ్జాలు అన్ని ఆధారాలతో సహా నిరూపిస్తామన్నారు. షేక్ పేట్ బస్తీలో 4 ఎకరాలలో ఉన్న హనుమాండ్ల గుడిని కూలగొట్టి, దేవుని భూములను కూడా వదలని రంజిత్ రెడ్డి విశ్వేశ్వర్ రెడ్డి మీద బురద చల్లడం హాస్యాస్పదమన్నారు. మొక్కజొన్నల కొనుగోళ్ల కుంభకోణం, వందల ఎకరాల ను మింగిన మీకు అవినీతి మీద మాట్లాడే అర్హత లేదన్నారు. విశ్వేశ్వర్ రెడ్డి మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తే బొంద పెడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ కు అభ్యర్థులు దొరకక పట్నం సునీత ను అభ్యర్థిగా నిలబెట్టడానికి ప్రయత్నిస్తుందనీ, భర్త బీఆరెఎస్ లో ఉండగా, భార్యకు కాంగ్రెస్ లో టిక్కెట్ ఇస్తున్నారు అంటే ఆ రెండు పార్టీల రహస్య ఎజెండా మనకు అర్థం అవుతుందనీ ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అధికార ప్రతినిధి రాణి రుద్రమ దేవి, రాజేంద్రనగర్ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి, అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత, కొండల్ రెడ్డి, మల్లారెడ్డి, మల్లేష్ యాదవ్, బాజీ మహేష్ యాదవ్, విఠల్, బొక్క బాల్ రెడ్డి, ప్రేమ్ రాజు, వై శ్రీధర్, జనార్దన్, బాబురావు, నిఖిల్, విజయ్ కుమార్, విక్రమ్ చారి, కొమురయ్య, ఖాసిం, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

మణికొండ కౌన్సిల్ అవిశ్వాస తీర్మానంపై నైతిక విజయం కూటమిదే

మణికొండ మున్సిపాలిటీ అసమ్మతి కౌన్సిలర్లు

గండిపేట, ఫిబ్రవరి 23(ప్రభాత ఉదయం)మణికొండ కౌన్సిల్ అవిశ్వాస తీర్మానంపై నైతిక విజయం తమదేనని అసమ్మతి కూటమి కౌన్సిలర్లు స్పష్టం చేశారు. గురువారం కౌన్సిల్ సమావేశంలో తాము విశ్వాసం కొల్పోయామని చేస్తున్న ప్రచారంలో విశ్వసనీయత లేదని, మొదటి నుండి చైర్మన్ చేస్తున్న ఒంటెద్దు పోకడలకు నిరసనగా పార్టీలకు అతీతంగా 10 మంది కౌన్సిలర్లం ఏక లక్ష్యంతో ముందుకు సాగుతున్న తరుణంలో మాలో ఒకరు వెన్నుపోటు పొడువుగా, తటస్థముగా ఉన్న సోదరీమణి ఒకరు కలువడం, మెజార్టీ వైపు మొగ్గు చూపుతానని మొదటి నుండి చెబుతూ వచ్చిన వైస్ చైర్మన్ మాట మీద నిలబడడంతో మేమంతా నైతిక విజయం సాధించినామని గర్వంగా చెబుతున్నామన్నారు. భవిష్యత్తులో ప్రజా సమస్యలపై ముక్త కంఠంతో చైర్మన్ ఒంటెద్దు పోకడలకు కళ్ళెం వేస్తూ ప్రజాసేవ కొనసాగిస్తు అందరి మన్ననలను పొందుతామన్నారు. కౌన్సిల్ మొత్తంగా గల 20 మంది కౌన్సిలర్లలో మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ కేవలం 7 మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానంలో పాల్గొనకుండా గోవాలో తన అధుపాజ్ఞలలో కట్టడి చేసి, లోపయకరంగా ఉన్న మున్సిపల్ చట్టాల నిబంధనలకు అనుగుణంగా కేవలం అవిశ్వాస తీర్మానంకు కావలసిన కోరం లేకుండా చేసి అదే తమ 8 మంది విజయం సాధించినట్టు గొప్పలు చెప్పుకోవడం పాలన పరిజ్ఞానం లేదని తేలి పోయింది, అస్సలు చైర్మన్ పై ఎంత మంది కౌన్సిలర్లకు నమ్మకం వుందో ప్రజల ముందు తేట తెల్ల మైనదని, ఇదీ ఒకందుకు అసలైన పరాజయమని తెలిసందువలన చైర్మన్ పదవికి అన్నరుడిగా మెజార్టీ సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. చైర్మన్ కస్తూరి నరేందర్ నైతికంగా ఓటమిని అంగీకరించి భాధ్యత యుతంగా వెంటనే చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని మణికొండ పురపాలక సంఘం 7వ వార్డు కౌన్సిలర్ బిట్లు పద్మారావు సహచర కౌన్సిలర్లు డిమాండ్ చేశారు.

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏఐటీయూసీ నాయకులు జైపాల్ రెడ్డి

ఆరంగర్ చౌరస్తాలో మినీ బస్ టెర్మినల్ బస్టాండ్ నిర్మించాలి

ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 23(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఆరంగర్ చౌరస్తాలో గల ప్రభుత్వ స్థలంలో ఆర్టీసీ మినీ టెర్మినాలను నిర్మించాలని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర రహణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ,డి.అనంత మోహన్ లను కలిసి వివరించారు. అరాంఘర్ చౌరస్తాలో గల ప్రభుత్వ స్థలంలో 2017 సంవత్సరంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా పని చేసిన రఘునందన్ రావు కాటేదాన్ సర్వేనెంబర్ 54,55 లో 7 ఎకరాల 22 గుంటలు ప్రభుత్వ భూమి అధికారులతో సర్వే చేయించారన్నారు. 2018లో కలెక్టర్ లోకేష్ కుమార్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆర్టీసీకి ఇస్తున్నట్లు జీవో విడుదల చేసిన విషయాన్ని మంత్రి ప్రభాకర్ కు అన్ని వివరాలు ఇచ్చారు. అందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందిస్తూ ఆర్టీసీ అధికారులకు మినీ టెర్మినల్ బస్ స్టాండ్ ఏర్పాటు చేయటానికి ఆదేశానికి ఇస్తానని చెప్పారన్నారు. ఈ ప్రభుత్వ భూమిని కాపాడాలని లేని పక్షంలో కబ్జాకు గురవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యేసు రత్నం ,మద్దిలేటి, ఇతరులు పాల్గొన్నారు

ఇంటి తాకట్టు విషయంలో జరిగిన గొడవలో ఒకరు మృతి

దశరథ్ (ఫైల్ ఫోటో)

బుద్వేల్, ఫిబ్రవరి23(ప్రభాత ఉదయం) : ఇంటి తాకట్టు విషయంలో జరిగిన గొడవ కారణంగా ఓ వ్యక్తి గుండెపోటు తో మరణించాడు . ఈ సంఘటన రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ గూడ కృష్ణానగర్ కాలనీలో గురువారం జరిగింది . వివరాలు ఈ విధంగా ఉన్నాయి. హైదర్ గూడ కృష్ణానగర్ కు చెందిన దశరథ్ ఆటో డ్రైవర్ గా పనిచేసేవాడు. ప్రస్తుతం కిరాణా దుకాణం నిర్వహిస్తున్నాడు . 2005లో దశరథ్ కు కూకట్ పల్లి కు చెందిన బాల పుల్లయ్య అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. దశరథ్ బాల పుల్లయ్య వద్ద డ్రైవర్ గా పనిచేసేవాడు. వీరిద్దరి మధ్య ఉన్న పరిచయంతో దశరథ్ కు హైదర్ గూడ కృష్ణ నగర్ లో ఉన్న ఇంటి కాగితాలను బాల పుల్లయ్య బ్యాంకులో పెట్టి డబ్బులు తీసుకున్నాడు. అలా వచ్చిన డబ్బుల్లో కొంత మొత్తాన్ని దశరథ్ కు ఇచ్చాడు. 2017లో తాకట్టు పెట్టిన ఇంటి కాగితాలకు డబ్బులు చెల్లించాల్సి ఉండగా బాల పుల్లయ్య అతనికి తెలిసిన వాళ్ల ద్వారా బ్యాంకులో డబ్బులు కట్టి పేపర్లను తీసుకువచ్చారు. కృష్ణానగర్ లోని ఇంట్లో దశరథ ఉంటుండడం , బాల పుల్లయ్యకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకపోవడంతో ఇంటి పత్రాలను తన వద్దనే ఉంచుకున్న బాల పుల్లయ్య ఇతరులకు ఆ స్థలాన్ని శుక్రవారం అమ్మేశాడు. కొన్న వాళ్ళు వచ్చి ఇంటిని పరిశీలిస్తుండగా, కుమార్తె ద్వారా సమాచారం తెలుసుకున్న దశరత్ అక్కడికి వచ్చి వారితో గొడవపడ్డాడు. అనంతరం వాళ్ళు అక్కడి నుంచి వెళ్లిపోయారు . శ్రీకాంత్ తండ్రిని ఇంటికి తీసుకువచ్చాడు . ఇంటికి వచ్చిన దశరథ్ గుండెపోటు గురై మరణించాడు . దీంతో శ్రీకాంత్ తమ తండ్రి మరణానికి కారణం బాల పుల్లయ్య అతని మనుషులని అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దశరత్ ఇంటికి వచ్చిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేశాను

మైనర్ బాలికను వేధిస్తున్న యువకునిపై ఫోక్సో యాక్టు ప్రకారం కేసు నమోదు

రాజేంద్రనగర్, ఫిబ్రవరి23(ప్రభాత ఉదయం): మైనర్ బాలికను వేధిస్తున్న ఓ యువకుడిపై అత్తాపూర్ పోలీసులు ఫోక్సో యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి శుక్రవారం రిమాండ్ కు తరలించారు . వివరాలు ఈ విధంగా ఉన్నాయి . పాతబస్తీలో నివాసముండే ఓ మైనర్ బాలిక ను చాలాకాలంగా అదే ప్రాంతానికి చెందిన మహమ్మద్ అలీ(19) వేదిస్తున్నాడు. దీంతో ఆ బాలిక కుటుంబ సభ్యులు పాతబస్తి నుంచి వారి నివాసాన్ని అత్తాపూర్ కు మార్చారు. అయినా మహమ్మద్ అలీ ఆ బాలికను వేధించడం ఆపలేదు. అత్తాపూర్ కు వచ్చి మరీ వేధిస్తున్నాడు. ప్రేమించమని ఒత్తిడి తెస్తున్నాడు. దీంతో బాలిక కుటుంబ సభ్యులు అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు . కేసు నమోదు చేసుకున్న అత్తాపూర్ పోలీసులు మహమ్మద్ అలీ ని అరెస్టు చేసి శుక్రవారం ఫోక్సో ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.

ఎల్బీనగర్ 'సిరీస్' భూముల్లో అక్రమ నిర్మాణాలపై విచారణ చేపట్టాలి

ఏ ఐ ఎఫ్ బి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23(ప్రభాత ఉదయం) ఎల్బీనగర్ లో సిరీస్ ఫార్మా కంపెనీకి ప్రభుత్వం కేటాయించిన భూముల్లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై విచారణ చేపట్టాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ కు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ (ఎఐఎఫ్ బీ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రంగారెడ్డి జిల్లా ప్రధానకార్యదర్శి బీ రాములు యాదవ్ వినతి పత్రం అందజేశారు. అప్పటి బహదూర్ గూడ ప్రస్తుత ఎల్బీనగర్ లో సిరీస్ (సౌత్ ఇండియా రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్) ఫార్మా కంపెనీకి సర్వే నెంబర్ 49/13లో మొత్తం 14 ఎకరాల 31 గుంటల భూమిని నాటి ప్రభుత్వం కేటాయించింది. దీంతో ఆ కంపెనీ 1987 అక్టోబర్ 9న మందుల తయారీని ప్రారంభించింది. మందుల తయారీతో వెలువడిన రసాయనాలతో కలుషిత జలాలను ఎల్బీనగర్ పరిసరాలలో వదిలేవారు. ఫార్మ కంపెనీ పదేండ్లు కొనసాగాక ఎల్బీనగర్ లో జనాభా పెరగడం, బస్తీలు, కాలనీలు ఏర్పడ్డాయి. దీంతో పైప్ లైన్ ద్వారా చైతన్యపురిలోని నాలాలోకి వదలడంతో మూసీలోకి వదిలేవారు. దీంతో మూసీలో రసాయనాలను వదలడం అప్పటి ప్రభుత్వం నిషేదించడంతో సిరీస్ కంపెనీ కలుషిత జలాలను ఎల్బీనగర్ లోని కంపెనీ భూమిలోకి పంపించడం మొదలుపెట్టింది. దీంతో సిరీస్ కంపెనీలోని భూ భాగం తోపాటు చుట్టూ ఉన్న ప్రాంతమంతా విషపూరిత రసాయనాలతో నిండిపోయింది. దీంతో ఎల్బీనగర్ కాలుష్య ప్రాంతంగా మారిపోయింది. ఈ ప్రాంతంలో మేత కోసం వెళ్లిన పశువులు, మేకలు, గొర్లు అనేక మృత్యువాతపడ్డాయని, ప్రభుత్వం 2005లో సిరీస్ ఫార్మా కంపెనీని ఇక్కడి నుంచి తరలించింది.కానీ, ఇప్పటికీ సిరీస్ కంపెనీ చుట్టూ పక్క ప్రాంతాల్లో బోర్లు వేసినా కలుషిత నీరు వస్తుందని స్థానికులు చెబుతున్నారు. దాదాపు 300 మీటర్ల లోతులో కలుషితమై విషపూరిత జలాలు నిక్షిప్తమై ఉన్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. అయితే, అధికారులు భూగర్భంలోని మట్టిని, నీటిని పరీక్షించకుండానే రూ.500 కోట్ల విలువైన ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. అప్పటి అధికారులు, పార్టీ పెద్దల అండదండలతో వాసవి కన్స్ట్రక్షన్స్ కంపెనీ దర్జాగా అక్రమ నిర్మాణాలను చెప్పడుతుందన్నారు. అక్రమంగా జరుగుతున్న ఈ నిర్మాణాలను వేయడానికి తక్షణ చర్యలకు ఆదేశించాలనికలెక్టర్ కు విన్నవించారు. సిరీస్ ఫార్మా కంపెనీకి ఆనాటి ప్రభుత్వం కేటాయించిన సర్కార్ భూములను స్వాధీనం చేసుకొని ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని రాములు యాదవ్ కలెక్టర్ ను కోరారు.

నూతన టెక్నాలజీతో విద్యుత్ బిల్లుల జారీ చేయాలి

కందుకూర్ విద్యుత్ డిఈ రాజారాం రెడ్డి

విద్యుత్ కస్టమర్లకు సక్రమంగా బిల్లు అందేలా పనిచేయాలి

సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగిస్తున్న డి ఈ రాజారాంరెడ్డి

సమావేశంలో పాల్గొన్న విద్యుత్ సిబ్బంది

కందుకూరు, ఫిబ్రవరి 23(ప్రభాత ఉదయం) విద్యుత్ కస్టమర్లకు సక్రమంగా ఇంటింటికి విద్యుత్ సిబ్బంది, ప్రైవేటు మీటర్ రీడర్లు ఇంటింటికి విధిగా బిల్లు అందేలా పనిచేయాలని కందుకూర్ విద్యుత్ డివిజన్ డివిజనల్ ఇంజనీర్ పి రాజారాం రెడ్డి సూచించారు. శుక్రవారం పహాడీ షరీఫ్ విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయంలో టి ఎస్ ఎస్ పి డి సి ఎల్ సిఎండి ముషారఫ్ ఫరుఖీ ఆదేశాల మేరకు విద్యుత్ సిబ్బంది, మీటర్ రీడర్ల తో సమావేశం ఏర్పాటు చేసి విద్యుత్ బిల్లుల జారీపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డివిజనల్ ఇంజనీర్ రాజారాం రెడ్డి మాట్లాడుతూ... ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి విద్యుత్ బిల్లులను ఇంటింటికి జారీ చేసే అంశంపై సిబ్బందికి అవగాహన కల్పించారు. విద్యుత్ సిబ్బంది, ప్రైవేట్ విద్యుత్ మీటర్ రీడర్లు ప్రతినెల 8 రోజుల్లో విద్యుత్తు బిల్లులు కస్టమర్లకు చేరే విధంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులకు అమలు చేస్తున్న 200 విద్యుత్ యూనిట్ల ఉచిత సరఫరా ప్రక్రియ అర్హులకు అందే విధంగా విద్యుత్ సర్వీసు నెంబర్ కు ఆధార్, తెల్ల రేషన్ కార్డు నెంబర్ ను అనుసంధానం చేయాలన్నారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి విద్యుత్తు వినియోగదారులకు నాణ్యమైన, 24 గంటల విద్యుత్ ను అందించటానికి కృతనిశ్చయంతో ముందుకు వెళుతుందని ప్రభుత్వ లక్ష్యాన్ని సంస్థలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలన్నారు. విద్యుత్తు బిల్లులు జారీ చేసే ప్రక్రియ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రతి మీటర్ కు స్కాన్ చేసి బిల్లు అందే విధంగా క్షేత్రస్థాయిలో సిబ్బంది పని చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కె వి ఎన్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఫెర్నాండెజ్ ఫౌండేషన్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో యూనిక్ బర్త్ కేర్ ప్రాక్టీషనర్ (బర్త్ డౌలా) సర్టిఫికేట్ కోర్స్

దరఖాస్తులు సమర్పించడానికి చివరి తేదీ 29

ఉద్యోగ భవిష్యత్‌కు అవకాశాలు పుష్కలం..

హైదరాబాద్, ఫిబ్రవరి 23,(ప్రభాత ఉదయం) యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ , ఫెర్నాండెజ్ ఫౌండేషన్ నేతృత్వంలోని బర్త్ కేర్ ప్రాక్టీషనర్ (బర్త్ డౌలా) ఆన్‌లైన్ సర్టిఫికేట్ కోర్సుకు సంబంధిచిన చివరి తేదీ సమీపిస్తోంది. యూనివర్సిటీ ఆధ్వర్యంలోని సెంటర్ ఫర్ డిజిటల్ ట్రైనింగ్ అండ్ లెర్నింగ్ రిసోర్సెస్ ప్లాట్‌ఫారమ్ ద్వారా ఈ ఆన్‌లైన్ సర్టిఫికేట్ కోర్సు అందించబడుతుంది. ఈ కోర్సులో భాగంగా గర్భం, జననం, తక్షణ ప్రసవానంతర సమయానికి సంబంధిత కుటుంబాలను ఆదుకోవడంలో నైపుణ్యాలు, విజ్ఞానాన్ని నేర్పుతుంది. 10o2 విద్యలో ఉత్తీర్ణత, ఆంగ్లంలో మంచి కమ్యూనికేషన్ నైపుణ్యాలతో పాటు గర్భిణీ జంటలకు సహాయం చేయాలనే అభిరుచి ఉన్న అభ్యర్థులు ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తులను సమర్పించడానికి చివరి రోజు 29 ఫిబ్రవరి 2024.ఈ కోర్సుకు శిక్షణ అందించే ఫ్యాకల్టీలో ఫెర్నాండెజ్ హాస్పిటల్‌లో డౌలా సపోర్ట్ సర్వీసెస్ హెడ్ పూజా షెనాయ్, సర్టిఫైడ్ లేబర్ డౌలా విభాగంలో 30 ఏళ్లకు పైగా అనుభవమున్న సెలెస్టినా కావిందర్ ఉన్నారు. ఈ కోర్సు కోసం నమోదు చేసుకున్న తర్వాత., అభ్యర్థికి 6 నెలల శిక్షణ , 6 జననాలకు బర్త్ సపోర్ట్‌తో సహా కోర్సును పూర్తి చేయడానికి రెండు సంవత్సరాల సమయం ఉంటుంది. శిక్షణలో స్వీయ-గమన (స్వయం పరిశీలన) ఇ-లెర్నింగ్ మాడ్యూల్స్, బర్త్ సపోర్ట్, ప్రత్యేక చర్చలతో పాటు 4 శిశుజనన తరగతులను బహిర్గతం నిర్వహిస్తారు. కోర్సు నిర్మాణంలో ముఖ్యంగా 45 గంటల ప్రత్యేక పఠనం, మెంటర్‌లతో 15 గంటల పాటు చర్చలు కొనసాగుతాయి. ఈ నేపథ్యంలో రాబోయే కోర్సు గురించి ఫెర్నాండెజ్ ఫౌండేషన్ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎవిటా ఫెర్నాండెజ్ మాట్లాడుతూ, "వినూత్నమైన ఈ సర్టిఫికేట్ కోర్సును అందించడానికి మేము సంతోషిస్తున్నాము. ఇది ఒక అభ్యర్థి బర్త్ డౌలా పాత్ర గురించి తెలుసుకోవడానికి, నిరంతర శారీరక, మానసిక, సమాచార మద్దతును అందించడంలో కీలకంగా పనిచేస్తుంది. ఈ కోర్సుతో ప్రసవానికి ముందు, ప్రసవానంతరం మరికొంత కాలం తర్వాత ఆ జంటలకు

సానుకూల-సాధికారత కల్పిస్తూ., మధురమైన జనన అనుభవాన్ని సాధించడంలో సహాయపడాలని" ఆశించారు.ప్రస్తుత తరుణంలో ఈ కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు చాలా మంచి కెరీర్ అవకాశాలు ఉన్నాయి. ఎక్కడైనా సరే ఒక డౌలా ఒక జననానికి రూ.15,000 నుండి 35,000 లేదా అంతకంటే ఎక్కువ కూడా సంపాదించవచ్చు.సాధారణంగా బర్త్ సెంటర్స్ (జనన కేంద్రాలు) డౌలా విధానానికి స్నేహపూర్వకంగా ఉంటాయి. ఈ మధ్య కాలంలో ఆసుపత్రులు కూడా సుశిక్షితులైన, ప్రొఫెషనల్ డౌలాస్ అందించే జనన సహాయానికి విలువనివ్వడం ప్రారంభించాయి. డౌలా కేవలం మద్దతును మాత్రమే కాకుండా గర్భిణీ జంటలకు ప్రినేటల్ యోగా, ప్రసవ విద్య, చనుబాలివ్వడం, కౌన్సెలింగ్, హిప్నోబర్థింగ్ వంటి అదనపు సహాయ సేవలను అందించడానికి సర్టిఫికేట్ శిక్షణ పొందవచ్చు. ఈ శిక్షణ ప్రసవం, ప్రసవానంతర పరిస్థితులు, చైల్డ్ బర్త్ తదితర అంశాల్లో అవగాహన పెంచడానికి సహాయకారిగా పనిచేస్తుంది.గత సంవత్సరం జనవరిలో ఫెర్నాండెజ్ ఫౌండేషన్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో అకడమిక్ ఎక్స్ఛేంజ్, రీసెర్చ్ అండ్ ట్రాన్స్లేషనల్ రీసెర్చ్ ఇనిషియేటివ్‌లను చేపట్టేందుకు మూడు సంవత్సరాల అవగాహన ఒప్పందంపై సంతకం చేశాయి.

నమోదు వివరాలు:

బర్త్ కేర్ ప్రాక్టీషనర్ (బర్త్ డౌలా) సర్టిఫికేట్ కోర్సు గురించి మరింత తెలుసుకోవడానికి కాల్ -73373 20910 నెంబరుతో లేదా ఇమెయిల్ - doulacourse@fernandez.foundationలో సంప్రదించవచ్చు.

ఈ నెల 25 న గురుకుల సిఓఈ సెకండ్ లెవెల్ స్క్రీనింగ్ పరీక్ష

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23(ప్రభాత ఉదయం)తెలంగాణా సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాల గద్వాలలో సీఓఈ గురుకులాలలో ఇంటర్మీడియట్ ప్రవేశాలకై రెండవ స్క్రీనింగ్ పరీక్ష ఈనెల 25న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించడం జరుగుతుందని జోగుళాంబ గద్వాల జిల్లా సాంఘిక సంక్షేమ జిల్లా సమన్వయ అధికారి ఎస్.రఘు, కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులు సి ఓ ఈ ఫస్ట్ లెవెల్ స్క్రీనింగ్ పరీక్ష కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ ఈ నెల 4 న వ్రాసారని, పరీక్షలో పాస్ ఐనవారు మాత్రమే సెకండ్ లెవెల్ స్క్రీనింగ్ పరీక్ష వ్రాయడానికి అర్హులని తెలిపారు. హాల్ టికెట్లను డబ్లుడబ్లుడబ్లు.టిఎస్డబ్లుఆర్ఈఐఎస్ .కో.ఇన్ వెబ్ సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవాలని కోరారు. సెకండ్ లెవెల్ లో పాస్ ఐన వారు సి ఓ ఈ గురుకుల కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరవచ్చని తెలిపారు. సిఓఈ ఫస్ట్ లెవెల్ స్క్రీనింగ్ పరీక్ష పాస్ ఐన విద్యార్థులు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పరీక్ష కేంద్రానికి విద్యార్థులు గంట ముందే చేరుకోవాలని సూచించారు. గద్వాల జిల్లాలలో పుటాన్ పల్లి సబ్ స్టేషన్ వద్ద గల తెలంగాణ సాంఘిక సంక్షేమం గురుకుల జూనియర్ కళశాలలో,ఎర్రవల్లిలోగల సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలల్లో సిఓ ఈ సెట్ పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

అండర్ 23 క్రికెట్ జట్టుకు ఎంపికైన అరుణ్ కుమార్ ను అభినందిస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

అండర్-23 క్రికెట్ జట్టుకు ఎంపికైన గద్వాల వాసి అరుణ్ కుమార్

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23(ప్రభాత ఉదయం)జాతీయ స్థాయిలో అండర్-23 క్రికెట్ జట్టుకు గద్వాలకు చెందిన క్రికెట్ క్రీడాకారుడు టి.అరుణ్ కుమార్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జాతీయ అండర్-23క్రికెట్ జట్టుకు ఎంపికైన అరుణ్ కుమార్ ను శాలువాతో సన్మానించారు. దేశానికి, గద్వాల ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామాంజనేయులు, తెలుగు లక్ష్మన్న దౌలన్న, నర్సింహులు, హనుమంతు రెడ్డి,ధర్మ నాయుడు, గంట రమేష్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కలలు సార్థకం చేసుకోవాలంటే ఇష్టపడి చదవాలి: ఎంపీపీ విజయ్ కుమార్

గట్టు, ఫిబ్రవరి 23(ప్రభాత ఉదయం)కన్న కలలు సార్థకం చేసుకోవాలంటే ఇష్టపడి చదవాలని గట్టు ఎంపీపీ విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం గట్టు మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమం, పదో తరగతి, ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థుల వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనా ఎంపీపీ విజయ్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితం అవుతుందన్నారు. పాఠశాలయే విద్యార్థులకు మొదటి సమాజం అన్నారు. విద్య ఆవశ్యకతను మరియు సామాజిక రుగ్మతలైన బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రతి ఒక్క విద్యార్థి కృషి చేయాలన్నారు. మద్యాన్ని సేవించడం వల్ల జరిగే అనర్థాలను మీ కుటుంబ సభ్యులకు తెలియజేయాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాలలో ప్రతిభ కనబరిచిన ఉత్తమ ఉపాధ్యాయులు, విద్యార్థులను సన్మానించారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషలాఫీసర్ గుంటి గోపిలత, రాయపురం ఎంపీటీసీ

విద్యార్థినికి జ్ఞాపికను అందజేస్తున్న గట్టు మండల ఎంపిపి విజయ్ కుమార్

రంగస్వామి, గట్టు మాజీ సర్పంచ్ ధనలక్ష్మీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాయి కుమార్ యాదవ్‌కు నియామక పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

దేవరకద్ర నియోజకవర్గం ఎంఎస్‌యుఐ ఉపాధ్యక్షులుగా సాయి కుమార్ యాదవ్

కొత్తకోట, ఫిబ్రవరి 23(ప్రభాత ఉదయం) దేవరకద్ర నియోజకవర్గం ఎం ఎస్ యు ఐ ఉపాధ్యక్షులుగా కొత్తకోట సాయి కుమార్ యాదవ్ నియమితులయ్యారు. శుక్రవారం ఎన్ ఎస్ యు ఐ కమిటీ సాయికుమార్ ను నియమించిన నియామక పత్రాన్ని దేవరకద్ర మధుసూదన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా సాయికుమార్ యాదవ్ మాట్లాడుతూ... దేవరకద్ర నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షుని ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే జిఎంఆర్ ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పి ప్రశాంత్, కొత్తకోట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీను , వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శులు ఎన్ జే బోయజ్, పి కృష్ణా రెడ్డి,కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్ బీచ్ పల్లి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ గుంత రమణ, జెసిబి రాములు,వై నరేందర్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు ముస్తాఫా,కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సాయి కుమార్ యాదవ్ మాట్లాడుతూ... రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్ నగర్ పార్లమెంటు స్థానం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునే విధంగా కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ విద్యార్థి విభాగం నాయకత్వంతో జిల్లాలో మరింత పార్టీని బలోపేతం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల ముందుకు తీసుకెళ్తానన్నారు. పార్టీ అధిష్టానం నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎన్ ఎస్ యు ఐ బలోపేతానికి కృషి సాయికుమార్ తెలిపారు

విద్యార్థులకు ఫుట్ బాల్ అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23(ప్రభాత ఉదయం) విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని ప్రధానోపాధ్యాయులు ఇమ్మానేయిల్ అన్నారు. శుక్రవారం గద్వాల పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు డిటిడిసి నర్సింహులు అధ్వర్యంలో ఫుట్ బాల్ క్రీడా కిట్టులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భాస్కర్ యాదవ్, హెచ్ఎంలు ఇమ్మానేయిల్, గోపీనాథ్, పిఈటిలు హేమవతి, స్రవంతి ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే లాస్య పార్థీవ దేహానికి నివాళ్లు ఆర్పిస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి

ఎమ్మెల్యే లాస్య నందిత భౌతిక కాయానికి గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి నివాళి

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23(ప్రభాత ఉదయం)పటాన్‌చెరు ఓఆర్ఆర్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో శుక్రవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి చెందారు. విషయం తెలుసుకున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అయన వెంటా ఎంపిపి విజయ్, జెడ్పిటిసి రాజశేఖర్ ఉన్నారు.

బీరోల్లు చౌరస్తాలో దుకాణాలలో చోరీ

చిక్కరు.....దొరకరు

జిల్లా కేంద్రంలో వరుస దొంగతనాలు

బెంబేలెత్తుతున్న ప్రజలు.. ఊరినిండా సీసీ కెమెరాలే

అయినా కానరాని దొంగలు

మూడు పువ్వులు ఆరు కాయలుగా దొంగల రాజ్యం

దొంగతనాలను అరికట్టేందుకు ప్రత్యేక టీములు: గద్వాల పోలీసులు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23(ప్రభాత ఉదయం)ఇళ్లకు తాళం వేసి వెళ్తే చాలు..మనం తిరిగొచ్చేసరికి దొంగలు ఇల్లు గుల్ల చేసేస్తున్న మాయదారి కాలమిది. ఎప్పుడెప్పుడు ఇళ్ళకు తాళం వేసి వెళ్తారా.. దోచుకుపోదామా.. అన్నట్లు కాచుకుని ఉంటున్నట్లుంది దొంగలు. జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఇటీవలి కాలంలో ఈ తరహా కొత్తరకం దొంగతనాలు మితిమీరిపోతున్నాయి. తాళం వేసిన ఇళ్ళను కనిపెట్టి, ఇక ఆ ఇళ్ళ యజమానులు ఇప్పుడిప్పుడే రారు అని నిర్ధారించుకుని రాత్రికి రాత్రి ఇళ్ళు దోచుకుపోతున్నారు. దీంతో ఇళ్ళ యజమానులు లబోదిబోమంటున్నారు. ఇళ్ళకు తాళం వేసి వెళ్ళేటప్పుడు చుట్టుపక్కల ఉన్నవారిని అప్రమత్తం చేసి వెళ్ళడమో, లేదా పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వడమో మనవాళ్లకు అలవాటు లేదు కదా!.. దీంతో దొంగల పని మరింత సులువైపోతోంది. ఏ అర్ధరాత్రో అపరాత్రో, లేదా పట్టపగలే వచ్చి ఎంచగ్గా ఇళ్ళ తాళాలు పగలగొట్టి, లోపలున్న బీరువాలు వగైరాలను కూడా పగలగొట్టి, ఉన్న సొత్తంతా మూటగట్టుకుపోతున్నారు. ఒకటి కాదు, రెండు కాదు, ఇలాంటి ఘటనలు జిల్లాలో తరచూ జరిగిపోతూనే ఉన్నాయి. దొంగతనం జరిగాక పోలీసులు వచ్చి, క్లూస్‌టీమ్ నిపుణులతో పరిశీలనలు జరిపి పోలీసు బృందాలతో దొంగల పనిపట్టడానికి రంగంలోకి దిగు తున్నారు. అలుపెరుగకుండా గాలిస్తూనే ఉన్నారు కానీ, దొంగల ఆచూకీ మాత్రం తెలియడం లేదు. తాళాలు పగలగొట్టడంలో నిపుణుల్కెన దొంగలు ఇలాంటి చోరీలను అవలీలగా చేసుకుపోతున్నట్లు జనం అనుకుంటున్నారు. తాళం వేసిన ఇళ్లనే ఎంచు కుంటున్నారు. ఒక వారం ఇక్కడ దొంగతనం జరిగితే, మరుసటి వారం మరోచోట ఇళ్ల తాళాలు పగలగొట్టి సొత్తు దోచుకుపోతున్నారు. పోలీసులకు పెద్ద సవాల్‌గా మారుతున్నాయి ఈ దొంగతనాలు. సుమారు గత సంవత్సరం పైగా ఇలాంటి చోరీలు జరుగుతూనే ఉన్నాయి. ఎక్కడా దొంగలు పట్టుపడడం లేదు. ఎవరింట్లో దొంగలు పడిరదీ, ఆ తర్వాత యజమానులు వచ్చి చూసేదాకా తెలియడం లేదు. ఇరుగు పొరుగు వారు ఎంతసేపని ఇతరుల ఇళ్ళకు కానీ, గుళ్ళకు కానీ కాపలా కాయగలరు?..ఎవరి పనులు వారివి. రాత్రిపూట ఏ ఇంట్లోన్నైనా తాళాలు పగులగొడుతున్న శబ్దం వినిపించినా లేచేదెవరు? ఏం జరుగుతోందని ఆరా తీసేదెవరు? రాత్రివేళల్లో తలుపులు తీసి బయటకు వెళ్ళాలంటే దొంగలభయం కదా! పోలీసులు రేయింబవళ్ళు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నా దొంగలు మాత్రం దొరకడం లేదన్నా ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఊరినిండా సిసి కెమెరాలు

గద్వాల పట్టణంలో ఊరి నిండా సిసికెమెరాలు ఉన్నా దొంగలు మాత్రం గుర్తించలేకపోతున్నారు అన్ని ప్రాంతాల్లోనూ సీసీ కెమెరాల నిఘా ఇంకా విస్తృతం చేయడమే కాక, వాటిని డేగకళ్ళతో అనుక్షణం పరిశీలిస్తుండడం కూడా ఎంతో అవసరమని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్లు, రైల్వేస్టేషన్లలో నిఘా పెట్టి, రాత్రివేళల్లో బస్సుల్లోంచి, రైళ్ళలోంచి ఎవరెవరు దిగుతున్నారో, ఎటు వెళ్తున్నారో, నిఘా కెమెరాల ద్వారా కనిపెట్టాలని,. ఇళ్ళకు తాళం వేసి వెళ్ళినా, దొంగల చేతిలో పడి ఇల్లు గుల్లవు తుండడం ఎంత ఘోరం?..ఈ దుస్థితి తొలగిపోవాలని కోరారు. ప్రజల భద్రతకు, వారి ఆస్తుల రక్షణకు ఇంకా ఎలాంటి చర్యలు తీసుకుంటే బావుంటుందో పోలీసు ఉన్న తాధికారులు, నిపుణులు ఆలోచించాలన్నారు. ఏదేమైనాసరే, ఇళ్ళ దొంగతనాలు పూర్తిగా సమసిపోయేలా పోలీసులు పటిష్టమైన చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ఇంజాపూర్ ప్రభుత్వ పాఠశాలకు స్థలం కేటాయించాలి

ఎమ్మెల్యే మల్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు

హయత్ నగర్, ఫిబ్రవరి 23(ప్రభాత ఉదయం) ఇంజాపూర్ మండల్ పరిషద్ ప్రాధమిక పాఠశాల కోసం స్థలం కేటాయించాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని కలిసి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. గత నెల ఈ పాఠశాల కోసం పీఎం శ్రీ పథకం క్రింద 54 లక్షలు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే రంగారెడ్డికి వివరించారు. రాబోయే నాలుగు సంవత్సరాలు ప్రతి యేటా 50 లక్షలు మంజూరు అవుతాయన్నారు. రంగారెడ్డి జిల్లా లో మండల పరిషత్ ప్రాధమిక పాఠశాలలో, కేవలం రెండు పాఠశాలలు మాత్రమే పీఎంశ్రీ పథకానికి ఎంపికయ్యా అన్నారు. ప్రస్తుతం ఉన్న భవనం కేవలం 150 గజాల్లో నిర్మించారని ఈ నిధులను వినియోగించులేని పరిస్థితి నెలకొందన్నారు. గ్రామస్థులు , స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు కలిసి రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించగలరని స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి వినతి పత్రం అందజేశారు. అందుకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, వెంటనే స్థలం కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ వచ్చారన్నారు. గతంలో సంఘీ నగర్, తొర్రూర్ నుండీ ఇంజాపూర్ గ్రామాల మీదుగా ఉన్న బస్సు సర్వీస్ పునరుద్ధరించాలని ఎమ్మెల్యే రంగారెడ్డిని కోరారు. గతం లో ఈ బస్సు సర్వీస్ ఉన్నప్పటికీ, కరోనా అనంతరం ఈ రోడ్డు మార్గంలో ఉన్న బస్సు సర్వీసును అధికారులు తొలగించారు. ఇటీవలే ఈ రోడ్డు మార్గం లో అనేక కొత్త కాలనీలు ఏర్పడడంతో, బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ఈ విషయాన్నీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. అందుకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సానుకూలంగా స్పందించి, అధికారులతో చర్చించి బస్సు ఏర్పాటు చేయటానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు బొక్క వంశీ ధర్ రెడ్డి, మల్లెల మైసయ్య,గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్,గుండా ధనరాజ్, రేవల్లి యాదగిరి, దర్శన్ ,మున్సిపాలిటీ కౌన్సిలర్లు నక్క శివలింగం, కాకుమాను సునీల్, బాలరాజ్ మరియు ధనరాజ్ పాల్గొన్నారు.

ఖమ్మం జిల్లాలోని పలు మండలాలలో పర్యటించిన డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు

ఖమ్మం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23(ప్రభాత ఉదయం) తెలంగాణా భారతీయ జనతా పార్టీ నిర్వహించబోతున్న "విజయ సంకల్పయాత్ర"ను ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో విజయవంతం చేయాలని డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు బిజెపి శ్రేణులను పోరారు. శుక్రవారం ఖమ్మం జిల్లా బీజేపీకి చెందిన పలు మండలాల అధ్యక్ష, కార్యదర్శులను కలసి, యాత్ర పోస్టర్ ను డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.